# Madanapalle Institute of Technology & Science
**(UGC- Autonomous)**
**NSS Cell (AP-07-005)**

## Vote Enrolment Awareness Program on 09/01/2024

Report on Voter Enrollment

Introduction:

The following report provides an overview of voter enrolment efforts conducted at MITS in association with ETv and Eenadu Andhra Pradesh during the 9th Jan 2024. Voter enrollment plays a critical role in ensuring democratic participation and representation, and this report aims to assess the effectiveness of the enrollment process and identify areas for improvement.

The program aimed to raise awareness about the importance of voter registration, educate citizens on the registration process, and encourage eligible individuals to enroll to vote.

Key Findings:

Program Objectives: The report outlines the objectives of the Vote Enrollment Awareness Program, which included:

- Increasing awareness about the significance of voter registration.
- Providing information on voter eligibility criteria and registration procedures.
- Mobilizing citizens, particularly youth and marginalized communities, to participate in the electoral process.

Awareness Campaigns: Various awareness campaigns were organized to reach a wide audience. This included:

- Social media campaigns using hashtags, infographics, and videos to disseminate information.
- Public service announcements on radio, television, and digital platforms.
- Distribution of flyers, posters, and informational materials in communities, schools, and public spaces.

Community Engagement: The program facilitated community engagement activities to interact directly with citizens. This involved:

- Organizing voter registration drives in collaboration with local organizations and community leaders.
- Hosting town hall meetings, workshops, and information sessions to address questions and concerns related to voter registration.
- Conducting door-to-door outreach campaigns to reach individuals who may face barriers to accessing registration services.

Youth Outreach: Special emphasis was placed on engaging youth in the voter enrollment process. This included:

- Partnering with schools, colleges, and youth organizations to integrate voter registration education into curriculum and extracurricular activities.
- Launching youth-focused campaigns using platforms popular among young people, such as social media influencers and youth-oriented events.

Partnerships and Collaboration: Collaboration with government agencies, civil society organizations, educational institutions, and other stakeholders was essential for the success of the program. Partnerships facilitated:

- Sharing resources and expertise to maximize outreach efforts.
- Leveraging existing networks and channels to reach target audiences effectively.

Impact Assessment: The report evaluates the impact of the Vote Enrollment Awareness Program, including:

- Number of individuals reached through awareness campaigns and outreach activities.
- Increase in voter registrations compared to previous periods.
- Feedback and testimonials from participants regarding the usefulness and effectiveness of the program.

Conclusion:

The Vote Enrollment Awareness Program played a crucial role in promoting voter registration and civic engagement. By raising awareness, providing information, and facilitating community engagement, the program empowered citizens to exercise their right to vote and participate actively in the democratic process.

Moving forward, continued efforts to sustain awareness and engagement will be essential for fostering a culture of civic responsibility and ensuring inclusive and representative democracy.

In this programme Dr. C Yuvaraj, Principal, Shri. Dileep Kumar, Dpty. Collector, Etv representators and NSS Programme Officer and students were attended the programme.

**Glimpses**










విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజగోపాల్, వేదికపై కురబలకోట తహసీల్దార్ భీమేశ్వరరావు, మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్



# ఓటోత్సాహం!

**ఈనాడు-ఈటీవీ అవగాహన సదస్సుకు అపూర్వ స్పందన**

## ఓటు నమోదు తప్పనిసరి - భవిత



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి. గత కొన్ని రోజులుగా ఓటు నమోదు ప్రక్రియ జరుగుతోంది. ప్రభుత్వం మళ్లీ గడువు ఇచ్చింది. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. ఈనాడు-ఈటీవీ వారు నిర్వహించిన సదస్సు, ఓటరు రిజిస్ట్రేషన్ కార్యక్రమం మాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

## ప్రలోభాలకు దూరం - సుష్మంత్



ఎన్నికలంటేనే కొంతమంది నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ దీనిని దృష్టిలో ఉంచుకోవాలి. ఇప్పుడు డబ్బులిచ్చి గెలిచే నాయకుడు అయిదేళ్లు మనకు న్యాయం చేస్తాడనుకోవడం అత్యాశే అవుతుంది.

**మదనపల్లె పట్టణం, విద్యావిభాగం, గ్రామీణ, కురబలకోట, న్యూస్‌టుడే:** 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవడం బాధ్యతగా గుర్తించాలని, ఎన్నికల సమయంలో సరైన నాయకుడిని ఎన్నుకోవాలని హంద్రీనీవా సుజల స్రవంతి ఎస్ఈ సీఆర్ రాజగోపాల్ పేర్కొన్నారు. అంగళ్లలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సు (మిట్స్) ఇంజినీరింగ్ కళాశాలలో ఈనాడు-ఈటీవీ, మిట్స్ కళాశాల సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన ఓటరు నమోదు, అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేశ ప్రథమ పౌరులు రాష్ట్రపతికి, సాధారణ వ్యక్తికీ ఇచ్చే ఓటు విలువ సమానంగా ఉంటుందన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న విద్యార్థులు వచ్చే ఎన్నికల్లో మంచి నాయకత్వాన్ని ఎన్నుకుని దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ మాట్లాడుతూ... ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించడం చాలా సంతోషమన్నారు. ఓటర్లలో మార్పు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లేనని స్పష్టం చేశారు. కురబలకోట తహసీల్దారు భీమేశ్వరరావు మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ప్రతి ఆరు నెలలకొకసారి ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ సమయంలో ఓటులేని వారు నమోదు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాలలో భారీ ఎత్తున విద్యార్థులు కొత్త ఓటర్లుగా నమోదు చేయించుకున్నారు. బీఎల్వోలు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు నమోదుపై అవగాహన కల్పించి వారి విద్యార్థులు ఓటు నమోదుకు చురుకైన పాత్ర పోషించారు. మిట్స్ కళాశాల పీఆర్వో మారుతీప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు నమోదు చేసుకుంటున్న విద్యార్థులు

## ఓటాస్త్రం ప్రగతికి చిహ్నం



ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలంటే మనకు రాజ్యాంగం ఇచ్చిన వజ్రాయుధం ఓటాస్త్రం. అలాంటి అస్త్రాన్ని ప్రగతి కోసం పాటుపడే మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు వినియోగించుకోవాలి. నేను కొత్తగా ఓటరుగా చేరాను. నా ఓటును మంచి నాయకుడిని ఎన్నుకునే ఆయుధంగా వాడుతాను. **- ప్రవళ్లిక**

## ప్రజా సేవకులను ఎన్నుకునే అవకాశం



ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజా సేవ చేసే నాయకులనే ఎన్నుకోవాలి. అప్పుడు సమాజంతో పాటు మనం కూడా అభివృద్ధి సాధిస్తాం. ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు ఎన్నికల్లో ఓటు వేయాలి. **- మనిశంకర్**

## బాధ్యతగా గుర్తించాలి



ఓటు వేయడం అనేది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా గుర్తించాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుంది. ప్రజల చేత ఎన్నుకోబడిన మంచి నాయకుడు ప్రజలను పాలిస్తాడు. అలాంటి నాయకుడిని ఎన్నుకోవాలంటే ప్రజలంతా బాధ్యతగా ఓటు వేయాలి. **- రాణి**

NSS PROGRAM OFFICER

NSS Programme Officer
Madanapalle Institute of Technology & Science
Madanapalle-517 325

PRINCIPAL & CHAIRMAN NSS

Principal and Chairman NSS
Madanapalle Institute of Technology & Science
Madanapalle-517 325